# పీజీఆర్ఎస్ అర్జీలణను వేగవంతంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, జూన్ 16 ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్లక్ష్యం చూపకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు.

వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



వైజాగ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పర్యటిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# కార్యకర్తలకు సంక్షేమమే నా ప్రధాన అజెండా

## ప్రజా దర్బార్ లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



పులివెందుల,జూన్ 16,ప్రభాత వార్త:

రాష్ట్రంలోనీ ప్రతి కార్యకర్త సంక్షేమమే నా అజెండా అని ప్రస్తుత ప్రభుత్వం పోలీస్ లను అడ్డుపెట్టుకొని కేవలం ప్రతి పక్ష పార్టీ నాయకుల, కార్యకర్తలను బయపెట్టి ప్రభుత్వ లోపాలను ప్రజలకు తెలియకుండా కప్పి పెట్టే ప్రయత్నాలు చేస్తోంది అని వైయస్సార్ కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తల సమస్యల విన్న అనంతరం వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అన్ని విధాల వారిని ఆదుకుంటా ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు.ప్రతి కార్యకర్త సమన్వయం పాటించాలి. ప్రజల తరుపున ఎంత వరకైనా పోరాడటానికి సిద్దంగా ఉన్నామన్నారు. అనంతరం ఉదయం10 గంటల వరకు వివిధ సంఘాల నాయకులు ఎంపీ నీ కలిశారు.అనంతరం వైయస్సార్ కడప జిల్లా కేంద్రంలో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేందు కు తరలి వెళ్లారు.ఈ కార్య క్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే





బ్రహ్మంగారిమఠం జూన్ 16 ప్రభాతవార్త

బ్రహ్మంగారిమఠం మండలం లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ లు కలిసి పరిశీలించారు. బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లి పంచాయతీలో దాదాపు 50 ఎకరాలలో నిర్మించబోతున్న నవోదయ పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం తోట్లపల్లి పంచాయతీలో 23 కోట్ల రూపాయలతో నిర్మించిన అంబేద్కర్ గురుకుల పాఠశాలను అలాగే బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడిపల్లె పంచాయతీలో స్మశానం కు సంబంధించిన 10.5 ఎకరాలలో చేయవలసిన అభివృద్ధి పనులను పరిశీలించి, ముందుగా స్మశానం చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని సంభందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి స్వాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ స్వామి, పిట్ పర్సన్ శంకర్ బాలాజీ నిర్వహించారు. వీరి వెంట ఆర్ డి ఒ చంద్రమోహన్, స్థానిక తహశీల్దారు కార్తీక్, ఎస్సై శివప్రసాద్ వారి సిబ్బంది ఉన్నారు. అలాగే నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, బ్రహ్మంగారి మఠం మండలం టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసులురెడ్డి , కానాల మల్లికార్జున రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర , యల్లటూరి సాంబశివా రెడ్డి శీలం నరసింహులు, పూజా శివయ్య యాదవ్ ,బ్రహ్మంగారిమఠం మండలం టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

=

# అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి..

### అధికారులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ కడప జిల్లా,

జూన్ 16: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని....ఒంటిమిట్ట మండలానికి చెందిన వెంకటసుబ్బమ్మ తమ పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింప జేయాలని అభ్యర్తించారు. ..తొండూరు మండలానికి చెందిన శ్రీనివాసులు పంట నష్టపరిహారం ఇప్పించాలని అర్జీని సమర్పించారు...వేంపల్లి మండలానికి లక్ష్మీ నారాయణ తన భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, మెప్మా పిడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ ఫలితాల్లో జింక చంద్రకాంత్ కు 6వ ర్యాంకు

కడప జూన్ 16 ప్రభాతవార్త

కడప దేశవ్యాప్తంగా జరిగిన ఎయిమ్స్ పరీక్ష ఫలితాలలో కడపకు చెందిన జింక చంద్రకాంత్ 6 వ ర్యాంకు సాధించాడు.ఆల్ ఇండియా స్థాయి ఎయిమ్స్ ఫలితాలలో సాధించిన 6వ ర్యాంకుకు ఢిల్లీ ఎయిమ్స్ లో కార్డియాలజీ సీటు వస్తుందని డాక్టర్ చంద్రకాంత్ చెప్పారు. తల్లిదండ్రులు రామకృష్ణ, ప్రభావతి,భార్య ప్రసన్న ప్రోత్సాహంతో ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలనే కోరిక బలంగా ఉండేదని ఆశయం నెరవేరిందని తెలియజేశారు. తనవంతుగా పేద ప్రజలకు అత్యుత్తమ వైద్య సహాయం చేస్తానన్నారు. కడప మరియాపురం సెయింట్ జోసెఫ్ స్కూల్ 10వ తరగతి,ఇంటర్మీడియట్ విజయవాడ శ్రీ చైతన్య లో, ఎంబీబీఎస్ హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రిలో, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎయిమ్స్ భువనేశ్వర్ లో పూర్తి చేసినట్లు డాక్టర్ చంద్రకాంత్ తెలిపారు. పీజీ తర్వాత రాసిన స్పెషలైజేషన్ పరీక్షల్లో కార్డియాలజీ విభాగంలో సీటు వస్తుండడం పట్ల ఆనందంగా ఉందన్నారు. ఎయిమ్స్ ఫలితాలలో ఆరో ర్యాంకు సాధించడం పట్ల చంద్రకాంత్ కు స్నేహితులు, బంధువులు,మిత్రులుశుభాకాంక్షలు తెలిపారు.



# సంక్షేమంపై విష ప్రచారం చేసేందుకు సిగ్గు లేదా?

### తల్లికి వందనంతో కడుపు మంట తట్టుకోలేకున్నారా?

### వైసిపి పై జగన్ మోహన్ రాజు ధ్వజం



రాజంపేట జూన్ 16 ప్రభాతవార్త దండు కోవడం, దోచుకోవడం దోపిడీ సొమ్మును ప్యాలెస్ లకు పంపడం వైసిపి నేత జగన్ కి తెలుస్తుందని సంక్షేమం మాత్రమే ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుస్తుందని, కూటమి ప్రభుత్వ సంక్షేమం చూసి ఓర్వలేక విష ప్రచారం చేస్తే ప్రజలు జగన్కు బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మంచిది మంచిగా స్వీకరిస్తే గౌరవం గా ఉంటుందని, అలా కాకుండా దిగజారుడు ప్రచారానికి దిగితే రానున్న రోజుల్లో ఉన్న పరువు కూడా పోయి వచ్చే ఎన్నికల్లో ఉన్న సీటు కూడా పోవడం ఖాయమని స్పష్టం చేశారు. రాజంపేటలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ జగన్ హయంలో అమ్మ ఒడి పేరుతో ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తే నేడు కూటమి ప్రభుత్వం ఎంతమంది పిల్లలు ఉన్నా ఉదారంగా పదివేల కోట్ల రూపాయలు తల్లికి వందనం పథకం ద్వారా చెల్లించడం తెలియదా అని ప్రశ్నించారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఖాతాలోకి 2000 చేరాయని చెప్పడం నీతిమాలిన వ్యవహారం అన్నారు. ఇది నిరూపించలేక పోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని వైసీపీని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలే గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఒకటో తేదీ జీతాలు ఇవ్వలేని ఆర్థిక పరిస్థితి నుంచి ,ఎప్పుడు జీతాలు ఇస్తారో తెలియని పరిస్థితి నుంచి, ఒకటో తేదీ జీతాలు, నెలాఖరులోకే పెన్షన్లు ఇచ్చే స్థాయికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దిన దార్శనికుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఇకనైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకొని ప్రవర్తించాలని సూచించారు.వైసిపి ఆరోపణలు నిరూపించలేక పోతే మోకాలి పై కూర్చుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ చట్టపరమైన చర్యలకు సిద్ధమని హెచ్చరించారు.వైసిపి దిగజారుడుతనాన్ని ప్రజలు గ వ ం ని స ు న ా ్న ర ని స పేర్కొన్నారు.తల్లికివందనం,,,బిడ్డల విద్యకు వరం అన్నారు. ప్రతి కుటుంబంలో ప్రతి బిడ్డా చదువుకోవాలన్న ఉన్నత ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టారని కొనియాడారు. దీన్ని చూసి వైసిపి ఓర్వ లేకపోతే వారి కర్మ అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, నాగ ముని రెడ్డి, పరుశురాం నాయుడు, వాణి, శ్రీహరి, శ్రీను, రామ్మోహన్ పాల్గొన్నారు.

.

# ప్రాథమిక విద్య విద్యార్థులకు పునాది లాంటిది

## ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, జూన్ 16 ప్రభాతవార్త :

ప్రాథమిక విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం పట్టణంలోని అనపగుట్ట, అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో నైపుణ్యతతో కూడిన విద్యను బోధిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు ఉన్నత అవకాశాలు ఉంటాయన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో కార్పోరేట్ స్కూల్స్‌కు దీటుగా విద్యాభోదన ఉండాలన్నారు. మద్యాహ్న భోజనం కూడా విద్యార్థులకు నాణ్యతగా, రుచికరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షంషీర్, రఘుపతినాయుడు, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డప్ప, మల్లికార్జుననాయుడు తదితరులు పాల్గొన్నారు. ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు. శ్రీదేవి గార్డెన్స్‌లో ఏపిఎస్‌పి డిసిఎల్ అధికారులు, కార్మికులతో నిర్వహించిన ఇంటింటికి సోలార్ విద్యుత్ వినియోగంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రియల్టర్ దారుణహత్య

### ఇంట్లో నిద్రిస్తుండగా బండరాయితో కొట్టి హత్యచేసిన అగంతకులు

### వివాహేతర సంబంధమే కారణమా....?



మదనపల్లెక్రైం, జూన్ 16 ప్రభాతవార్త :

మదనపల్లెలో అదివారం అర్థరాత్రి రియల్టర్‌ను దారణంగా హత్యచేసిన విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కొందరూ అగంతకులు ఇంట్లోకి చోరబడి, బండరాయితో కొట్టి హత్య చేశారు. భార్య ఎదుటే ఈ హత్య జరగటం పలు అనుమానాలకు తావిస్తోంది. వివాహేతర సంబంధమే హత్యకు కారణమై వుండవచ్చని తెలుస్తోంది. మృతుడి భార్యని పోలీసులు విచారిస్తున్నారు. హత్యకు సంబంధించి వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణ శివారులోని బసినికొండ బైపాస్‌రోడ్డు రామతులసమ్మ కళ్యాణ మండలం సమీపంలో నివాసం వున్న లేట్ నారపగారి క్రిష్ణమూర్తి కుమారుడు గంగాధర్ (37) రియల్టర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య వనిత, కుమార్తె హిమప్రియ, కుమారుడు మోక్షిత్‌లు వున్నారు. క్రిష్ణమూర్తి మొదటి భార్య నారాయణమ్మకు గణేష్, గంగాధర్‌లు పుట్టిన అనంతరం అమె చనిపోగా, అమె చెల్లెలైన ఉషాను రెండవ పెళ్లి చేసుకున్నాడు. అమెకు వెంకటేష్ అనే కుమారుడు వున్నాడు. 2014వ సంవత్సరంలో క్రిష్ణమూర్తిని అతని కుమారుడు గంగాధర్, రెండవ భార్య ఉషా, ఉషా చెల్లెలు భర్త రామకృష్ణలు హత్యచేసి మృతదేహాన్ని చెరువులో పడేశారు. అప్పటి పోలీసులు వీరి ముగ్గురిపై కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించారు. అయితే ఆ కేసులో సరైన సాక్ష్యాలు లేవంటు కేసును కొట్టేసినట్లు సమాచారం. ఇదిఇలా వుండగా ఆదివారం రాత్రి గంగాధర్ ఇంట్లో నిద్రిస్తుండగా 11 గంటల ప్రాంతంలో కొందరూ ఇంట్లోకి చోరబడి భార్య ఎదుటే బండరాయితో తలపై కొట్టి దారణంగా హత్యచేశారు. మృతుడి భార్య వనిత తాలుకా పోలీసులకు సమాచారం ఇవ్వటంతో డిఎస్పీ మహేంద్ర, సిఐ కళావెంకటరమణ, ఎస్ఐ చంద్రమోహన్‌లు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. గంగాధర్ ఇంట్లో వున్న సిసి కెమెరాలు 15 రోజులుగా పనిచేయకపోవటం, గంగాధర్ భార్య వనిత పొంతనలేని సమాధానాలు చెప్పటంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివాహేతర సంబంధం కారణంగానే హత్య జరిగి వుండవచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు. అర్థిక పరమైన లావాదేలా కారణంగా హత్య జరిగిందా, లేక విహేతర సంబంధం అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు సోదరుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంకు ఆసుపత్రి మార్చురీలో శవపంచనామా పూర్తి చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.





## .సుండుపల్లి తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మహబూబ్ చాంద్..

సుండుపల్లె, జూన్ 16, ప్రభాతవార్త:



సుండుపల్లె తాసిల్దార్ గా ఎస్. మహబూబ్ చాంద్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఉన్న తాసిల్దార్ ఎం దైవాదినం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు బదిలీ కావడంతో కోడూరు మండలం తాసిల్దార్ గా ఉన్న ఎస్ మహబూబ్ చాంద్ ని బదిలీలో భాగంగా జిల్లా కలెక్టర్ సుండుపల్లె తాసిల్దార్ గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలతో రెవిన్యూ సమస్యలపై గ్రీవెన్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సాయి శక్తులకు కృషి చేస్తానని, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## రైతులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవా..?

### రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ,

మైదుకూరు, జూన్ 16, ప్రభాతవార్త:



రాజకీయ పార్టీలు రాష్ట్రంలో అధికారం కోసం ఎన్నికల ప్రచార సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలకు నోచుకోవా అంటూ రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ,ఆధ్వర్యంలో మైదుకూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం జరిగినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ రాజ సింహ నరేంద్ర గారికి ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో రైతులతో జిల్లా రైతు సంఘం నాయకుడు రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం లోకి వస్తే ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన పాలక కూటమి నాయకత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మొదటి సంవత్సరం ఏ ఒక్క రైతుకు కూడా ఒక్క రూపాయి కూడా అందజేసే హామీని అమలు పరచక పోగా రెండవ సంవత్సరం మొదలై రైతులు పొలాల్లో పంటలు వేయడం మొదలవుతున్న ఇప్పటివరకు ఎలాంటి సహాయం అందలేదని రైతు హామీని అమలు చేస్తామని చెప్పకపోగా రకరకాల సాకులు చూపుతూ ఈ రైతులే ఈ హామీకీ అర్హులు అని తెలియ చేయకపోగా గత నెలలో ఈ కేవైసీ, ఈ నెలలో వేలిముద్రలు అనీ ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ రైతులను తిప్పుతున్నారని ఈ విధానాన్ని వెంటనే తొలగించి రాష్ట్రంలోని రైతుల భూమి రికార్డు అంతా ఆన్ లైన్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ఆధీనంలో ఉన్నందున అర్హత కలిగిన ప్రతి రైతు బ్యాంకు ఖాతాకు జమ చేసి రైతును ఆదుకోవాలని తహసిల్దార్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి నియోజకవర్గ కార్యదర్శి సహదేవుడు, మండల, పట్టణ కార్యదర్శులు నరసింహ, రామ్మోహన్, సమితి సభ్యులు, రైతులు మురళి, సైమన్, గుర్రం ఓబులేష్, భూమిరెడ్డి వెంకటసుబ్బయ్య, ధనరాజ్, రమేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె తాసిల్దార్ గా శ్రీనివాసులు

తంబళ్లపల్లె జూన్ 16 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండల తాసిల్దారుగా శ్రీనివాసులు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ను టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్ ల ఆధ్వర్యంలో పూలమాలలు, దుశ్శాలువులతో ఘనంగా సన్మానించి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామచంద్ర, యువనేత జగదీష్, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి, రెడ్డప్ప, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### వేరుశనగ విత్తన కాయలు రెండు బస్తాలు ఇవ్వాలి. దేరంగుల చంద్ర

తంబళ్లపల్లె జూన్ 16 ప్రభాతవార్త ః



ఖరీఫ్ వేరుశెనగ పంటను నమ్ముకున్న రైతాంగానికి కనీసం రెండు బస్తాల విత్తన కాయలు పంపిణీ చేయాలని పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర వ్యవసాయ అధికారులను కోరారు. సోమవారం పరసతోపు ఆర్ బి కే సెంటర్లో టిడిపి నాయకులు రైతులకు వేరుశనగ విత్తన కాయల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు తులసీదర్ నాయుడు, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, కన్నెమడుగు అధ్యక్షుడు సురేంద్ర, సుధాకర్ రెడ్డి, స్వామి రెడ్డి, జగదీష్, ఏ ఈ ఓ అంబేద్కర్, రైతులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త:



స్థానిక నాగ దస్తగిరి రెడ్డి హాస్పిటల్ నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వారి యొక్క అభివృద్ధికి ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి చేయాలని వారు తెలియజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్యరంగంలో ప్రజల కోసం తీసుకోవలసిన చర్యలపై విద్య వైద్యంలో తీసుకురావాల్సి న మార్పుల పైన నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నాయకులు నాయక్, వంశీ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వస్తు సామాగ్రి పంపిణీ



తంబళ్లపల్లె జూన్ 16 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు కే రామిగానిపల్లి పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ బాలరాజు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, వస్తు సామాగ్రి, స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక టీచర్ పద్మలత పదోన్నతి పై వెళ్లిన సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించిఆమెసేవలను కొనియాడార ు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు సురేంద్ర, భూమిరెడ్డి, సోమశేఖర్, వెంకటరమణ, టీచర్ హరినాథ్ రెడ్డి, టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం తో వైకాపా వెన్నులో వణుకు.

తంబళ్లపల్లె జూన్ 16 ప్రభాతవార్త ః



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి బిడ్డకు 15000 తల్లికి వందనం తల్లుల ఖాతాలో వేయడం తో వైకాపా నాయకుల్లో వణుకు మొదలైందని టిడిపి నాయకులు దేరంగుల చంద్ర, తులసీదర్ నాయుడు, ఉత్తమ రెడ్డి, సోమశేఖర్, రామచంద్ర, జగదీష్ హెచ్చరించారు. సోమవారం ఎన్టీఆర్ ఘాట్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సూపర్ సిక్స్ తో పాటు అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం దూసుకుపోతోందని 30 ఏళ్ల వరకు కూటమి పాలనకు తిరుగులేదని వైకాపా గల్లంత ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తల్లికి వందనం లబ్ధిదారులు, చిన్నారులు పాల్గొనడం విశేషం.

## రైతులకు వేరుశనగ విత్తన కాయలు సకాలంలో పంపిణీ చేయాలి.

### ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



..లక్కిరెడ్డిపల్లె; జూన్ 16 ప్రభాతవార్త

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులకు వేరుశనగ విత్తన కాయలు సకాలంలో అందించాలని లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్థానిక లక్కిరెడ్డిపల్లె టౌన్ సచివాలయము లో రైతులకు సిబ్బందితో కలిసి వేరుసెనగ విత్తనకాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారిని రాజకుమారి, ఉద్యాన శాఖ అధికారిని సింధూరితో కలిసి ఆయన మాట్లాడుతూ రైతులకు వేరుశనగ విత్తన కాయలతో పాటు కందులు వంటి చిరుధాన్యాల పంటలు విత్తనాలు అందజేసే లా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నాణ్యమైన విత్తనాలను అందజేసేందుకు చొరవ చూపాలన్నారు. ముదురు మామిడి తోటల్లో కలుపుముక్కల నివారణ చర్యలు చేపట్టేందుకు రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారానికి సూచించారు. ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా ఉద్యాన రైతులకు కత్తెరలు రంపాలు వంటివి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, చెంద్రాయుడు, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, సుబ్బరాయుడు, జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ భాష, వైఎస్ఆర్సిపి నాయకులు సుబ్బరాజు, రవి రెడ్డి ,దిలీప్ రాజు, సిబ్బంది ఏ ఈ ఓ కేరోలిన్, సాయి, తదితరులు రైతులు పాల్గొన్నారు

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి ఎస్ఐ మహమ్మద్ రఫీ

సిద్ధవటం జూన్16

మండలంలోని మాధవరం,1 గ్రామపంచాయతీ, పార్వతీపురం గ్రామంలో మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆదివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు చోరీల నియంత్రణపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా మండల ఎస్సై మహమ్మద్ రఫీ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాలతో, డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచన మేరకు పార్వతీపురంలో ఆదివారం రాత్రి పల్లెనిద్ర, కార్యక్రమం నిర్వహించి చోరీల నియంత్రణ కొరకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామస్తులు ఇంటికి తాళం వేసి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడితే ఫిర్యాదు చేయాలని మండల ఎస్సై రఫీ తెలిపారు

## పిల్లల, ల్లల తల్లిదండ్రులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సిద్ధవటం జూన్16 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు చిత్రపటంపై పిల్లల, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు మండలంలోని,టక్కోలి గ్రామ సచివాలయం ప్రాంగణంలో సోమవారం సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పిల్లల తల్లిదండ్రులు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి పిల్లల తల్లుల అకౌంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి ఒక్కరికి, లబ్ధి చేరే విధంగా13 వేలు జమ చేశారని చంద్రన్న పాలన పై పిల్లల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి అమలవుతున్నాయని కూటమి పాలన, సుపరిపాలనగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగ మునిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శివయ్య,, మాజీ విఆర్ఓ మునిరెడ్డి, ఓబుల రెడ్డి, చంద్ర ఓబుల రెడ్డి, శంకర్ సచివాలయ సిబ్బంది పిల్లల తల్లులు పాల్గొన్నారు

## సోలార్ తో అధిక లాభం .. సిజిఎం జానకిరామ్

పీలేరు జూన్ 16 ప్రభాతవార్త :



విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ చార్జీలను తగ్గించుకునేందుకు విధిగా తమ ఇండ్లపై సోలార్ టాప్ లు ఏర్పాటు చేసుకోవాలని ఎస్.పి.డి.సి.ఎల్ సిజిఎం జానకిరామ్ తెలిపారు. సోమవారం తిరుపతి మార్గంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో పీలేరు ఎస్.పి.డి.సి.ఎల్ ట్రాన్స్కో డివిజన్ పరిధిలోని అన్ని విభాగాలకు చెందిన విద్యుత్ సిబ్బందికి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా టెక్నికల్ డిఈ ఈశ్వర్ రెడ్డి, పీలేరు ఎడిఈ లు అమీర్, శివయ్య ఏఈలు అబ్దుల్ ఖాదర్ ఇలాహి, రామ్మూర్తి, ట్రాన్స్కో క్షేత్రస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిసి ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయండి

### .ఏపీ అంబేద్కర్ పూలే ఫౌండేషన్ చైర్మన్ పరసారత్నం

పీలేరు జూన్ 16 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 22న తిరుపతిలో జరిగే బిసి ఆత్మగౌరవ భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఏపీ అంబేద్కర్ పూలే ఫౌండేషన్ చైర్మన్ పరసారత్నం, బిసి ఆత్మగౌరవ భరోసా కన్వీనర్ కె. ఆల్ మెన్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం పీలేరు రోడ్లు భవనాల అతిథి గృహంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా తిరుపతిలోని ఇందిరా మైదానంలో 22న జరగనున్న ఈ సభకు రాష్ట్ర బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, జాతీయ బీసీ నాయకులు, సామాజిక ఉద్యమ నాయకులను ఆహ్వానించామని అన్నారు. అలాగే బీసీ ఆత్మగౌరవ భరోసా సమావేశానికి అన్ని వర్గాల ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేసేయాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు అన్నింటా ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగా పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఓబీసీకి, సీఎం కార్యాలయంలో సీఎం కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ టు చీఫ్ మినిస్టర్ ఇలా మెజారిటీ స్థానాల్లో బీసీలను నియమించడం బీసీల ఆత్మగౌరవానికి నిదర్శనమని కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ అధ్యక్షులు నాగరాజు, మాజీ పాల ఏకరి రాష్ట్ర చైర్మన్ మురళీ నాయునివారు, జానపద కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షులు పులిమామిడి యాదగిరి, పీలేరు నియోజకవర్గ బీసీ అధ్యక్షులు రామస్వామి, టిడిపి రాజంపేట పార్లమెంట్ సాధికారమిక కన్వీనర్ టి. వేణుగోపాల్, పీలేరు, కలికిరి మండలాల బిసి వడ్డెర సంఘ అధ్యక్షులు వసంత, బి. రమణ రాజు, ఎన్ పి ఎఫ్ నాయకులు రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

### చిరుధాన్యాలపై చిన్న చూపు స్థలం సేకరించారు పరిశ్రమ స్థాపించడం మరిచారు

పీలేరు జూన్ 16 ప్రభాతవార్త :

పీలేరులో రూ.5 కోట్లతో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా చిరుధాన్యాల సాగు, సాగు చేసిన రైతులకు అధిక ఆదాయం, వాటిలో విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు పీలేరులో రూ.5 కోట్ల వ్యయంతో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు 2023 జూన్ నెలలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పీలేరులోని ఆయిల్ సీడ్స్ ప్రాంగణంలో ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. 2023 జూన్ నుంచి ఇప్పటివరకు ఈ స్థలంలో ఎటువంటి పురోగతి లేదని ప్రకృతి వ్యవసాయ నిపుణులు, జిల్లా విజిలెన్స్ మరియు మోనిటరింగ్ కమిటీ సభ్యులు బోదీషా వలి అన్నారు. అన్నమయ్య జిల్లానే కాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వేలాది మంది రైతులు చిరుధాన్యాలు సాగు చేయడం జరుగుతుంది. పండించిన పంటను ముడి సరుకుగా కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి అమ్ముకోవడం ద్వారా రైతులు మరింత ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని కాబట్టి సంబంధిత జిల్లా అధికారులు దీనిపై దృష్టి సారించి పీలేరులో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ను త్వరగా స్థాపించి రైతులను ఆర్థికంగా ఎదిగేటట్లు చూస్తారని బోధిషా వలి ఈ సందర్భంగా కోరారు

## పిల్లల మరణాలు తగ్గించుటకే

### స్టాప్ డయేరియా కార్యక్రమం డాక్టర్ జులేఖ బేగం

పీలేరు జూన్ 16 ప్రభాతవార్త :



ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలను తగ్గించుటకే స్టాప్ డయేరియా (అతిసారా వ్యాధిని నిలిపేద్దాం )కార్యక్రమం ఈనెల 16నుండి జులై 31వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుచున్నదని డాక్టర్ జులేఖ బేగం అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశాకార్యకర్తలు ప్రతీ రోజూ వారి పరిధి లోని ఇళ్లను సందర్శించి 5సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న ఇంటిలోని తల్లులకు రెండు ఓ. ఆర్. ఎస్ పాకెట్స్, 14జింక్ మాత్రలు ఇస్తారణి మరియు వాటిని ఎప్పుడు వాడాలి,ఎలా వాడాలి,మోతాదు తెలియచేస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధాన వైద్యులు డాక్టర్ జులేక బేగం, ద్వితీయ వైద్యులు డాక్టర్ సాయిశ్రీ, ఆయుష్ వైద్యులు పీర్ ఖాదర్, పర్యవేక్షకులు సుధాకర్, భానుబి, ఎల్. టి. సురేష్, సీనియర్ ఏ. ఎన్. ఎమ్ హృదశ్వరి ప్రజలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులో కూటమి ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం

### వైస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సీయం దావూద్

ప్రొద్దుటూరు జూన్ 16 ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యను అభ్యసిస్తున్న పేదింటి బిడ్డల ఉన్నత విద్యకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ప్రొద్దుటూరు నియోజకవర్గం వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు సీఎం దావూద్ విమర్శించారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో విద్య వ్యవస్థల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. తక్షణమే రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మెయింటెనెన్స్ చార్జీలకు సంబంధించిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తహసిల్దార్ ఆఫీస్ లో బదిలీలు పర్వం..



సుండుపల్లె, జూన్ 16, ప్రభాతవార్త:

సుండుపల్లె తహసిల్దార్ ఆఫీస్ లో ఒకేరోజు నలుగురు బదిలీ అయ్యారు. వివరాల్లోకెళితే తహసిల్దార్ దైవాదినం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీస్ బదిలీ అయ్యారు. డిప్యూటీ తాసిల్దార్ అస్లాం భాష కేవీ పల్లి మండలం డిప్యూటీ తాసిల్దార్ గా బదిలీ అయ్యారు అక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ సుండుపల్లె డిప్యూటీ తాసిల్దార్ గా బదిలీ అయ్యారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస నాయక్ సంబేపల్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయ్యారు. శ్రీదేవి మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి సుండుపల్లెకు బదిలీ అయ్యారు. మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య రాజంపేట తాసిల్దార్ ఆఫీస్ కి బదిలీ అయ్యారు. వీరబల్లి మండల సర్వేయర్ గా పనిచేస్తున్న శ్రీదేవి సుండుపల్లికి బదిలీగా వచ్చారు. అనంతరం వీఆర్వోలు వీఆర్ఏలు కలిసి తాసిల్దార్ దైవాదినం కు శాలువా పూలమాలతో వీడ్కోలు పలికారు.

## జిల్లా సోషియల్ మీడియా కార్యదర్శిగా పవన్ నియామకం

పులివెందుల,జూన్16,ప్రభాత వార్త:



వైఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్. జిల్లా సోషియల్ మీడియా విభాగ కమిటీలో రెండవసారి కార్యదర్శిగా పవన్ కుమార్ ను నియమిస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారి చేశారు.ఈ సందర్భంగా కార్యదర్శిగా మరోసారి అవకాశం ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డిమరియు దేవిరెడ్డి శంకర్ రెడ్డిలకి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలనీ,నన్ను నమ్మి నాకు మరింతా బాధ్యతను ఇచ్చినారనీ పార్టీ కోసం అన్ని విధాలుగా మరింతా సేవలు అందించేందుకు శక్తి వంచన వరకు కృషి చేస్తాననీ పవన్ కుమార్ తెలిపారు.

## మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

కడప కార్పొరేషన్, జూన్ 16 ప్రభాతవార్త:



ఉద్యోగులు ఇప్పిస్తామని కొంతమంది మోసం చేశారని సోమవారం కడపలో జిల్లాను ఎస్పీని బాధితుడు మోహన్ కలిసి వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరామన్నారు. అనంతరం కడపలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఉద్యోగాలు వస్తాయని ఆశతో లక్షలు చెల్లించినట్లు ఆరోపించారు. కానీ ఉద్యోగాలు ఇప్పించలేదని మోసపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం



గాలివీడు, జూన్ 16(ప్రభాతవార్త):

మండలంలోని గోరాన్చెరువు గ్రామం ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న వర్నెల సుబ్బమ్మ నివాసంలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. బాధితురాలు సుబ్బమ్మ కథనం మేరకు.. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఇంట్లో ఉన్న టీవీ పేలి పెద్ద శబ్దం రావడంతో ఇల్లంతా ఒక్కసారి దట్టమైన పొగలతో కూడిన మంటలు కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందివ్వడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేవారు. ఈ ఘటనలో అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు గానీ ఇంట్లో ఉన్న రూ.20 వేల నగదు, బట్టలు,బియ్యం, టీవీ, బీరువా పూర్తిగా దగ్ధమవ్వగా దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. కూలీ నాలీ చేసుకుని జీవనం సాగించే తమకు జరిగిన నష్టంపై అధికారులు విచారణ జరిపి తగిన విధంగా ఆదుకోవాలని బాధిత కుటుంబసభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బదిలీపై వెళ్తున్న సెక్రటరీకి ఘనంగా సత్కారం

సిద్ధవటం జూన్16 ప్రభాతవార్త



విధి నిర్వహణలో భాగంగా బదిలీపై పెండ్లిమర్రి మండలం మైల కాలువ గ్రామ సచివాలయం కు బదిలీపై వెళ్తున్న పంచాయతీ సెక్రెటరీ శివయ్యకు ఘన సత్కారం చేశారుమండలంలోని,టక్కోలి గ్రామ పంచాయతీ సెక్రెటరీ విధి నిర్వహణలో భాగంగా బదిలీపై పెండ్లిమర్రి, మండలం, మైల కాలువ బదిలీ కావడంతో సోమవారం సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీ శివయ్య గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం తన వృత్తిలో భాగంగా ఎనలేని కృషి చేశారని చెత్త సేకరణ,, బీసీ కాలనీ రోడ్డు వెడల్పు, ఎస్సీ కాలనీలో మంచినీటి కొరత, చెత్త నుండి సంపద సృష్టించుట ఇలా అనేక కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారని ఆమె తెలిపారు బదిలీలు ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధి టిడిపి ధ్యేయం



లక్కిరెడ్డిపల్లి : జూన్ 16 ప్రభాత వార్త

రాష్ట్ర అభివృద్దే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె కూటమి ప్రభుత్వం నాయకులు డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి షఫీ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ పాఠశాలకు పంపిన ప్రతి పిల్లవానికి తల్లికి వందనం అందజేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వందే అని అన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ క్రింద ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఖాతాలో జమచేయబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామరాజు టిడిపి నాయకులు కావలి ఆంజనేయులు , రవీంద్ర , తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య , మహమ్మద్ , అలీ , సంజీవ రాజు , తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభను విజయవంతం చేయండి

## రామ మోహన్ రెడ్డి వీహెచ్ పిఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్

పీలేరు జూన్ 16 ప్రభాతవార్త :



మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభ ను విజయవంతం చేయాలని విహెచ్ పిఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ రామమోహన్ రెడ్డి తెలిపారు అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ దానియల్ మాదిగ ఆదేశాల మేరకు పీలేరు ఎం ఆర్ పి ఎస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తో పాటు వికలాంగుల హక్కులు , గుండె జబ్బుల పిల్లలపై అనేక సామాజిక ఉద్యమాలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం చాలా గర్వకారణంగా ఉందని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఆయన పద్మశ్రీ పురస్కారం అందుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ఈ అవార్డు కేవలం నేను మాత్రమే కాదు యావత్ నాకు అండగా ఉండిన సామాజిక, అణగారిన సమాజానికి ఇచ్చినట్లుగా భావిస్తున్నానని తెలపడం మాకందరికీ గర్వకారణంగా ఉందన్నారు విహెచ్పిఎస్ జాతీయ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభను అన్నమయ్య జిల్లాలోని విహెచ్పిఎస్ నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్చార్జి అమరాల వెంకటరమణ, విహెచ్పిఎస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, సుభహాన్, వెంకటేష్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు నరసింహ, రాము, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకులు పైన కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న పీలేరు సిఐ యుగంధర్ పై చర్యలు తీసుకోవాలి! ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జోహార్ బాబు

పీలేరు జూన్ 16 ప్రభాతవార్త :



పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ప్రశ్నించే దళిత నాయకులు మీద అక్రమ కేసులు పెట్టి వారిని మానసికంగా ఇబ్బంది పెడుతూ వారిని అవమానకరంగా చూస్తూ వేధిస్తున్న విషయంపై సోమవారం విజయవాడలో ఎస్సీ కమిషన్ కార్యాలయంలో సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ఎస్సీ కమిషన్ చైర్మన్ జోహార్ బాబు గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా టి.ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ పీలేరు సీఐ యుగంధర్ దళిత నాయకులను టార్గెట్ చేస్తూ స్టేషన్లోకి వచ్చిన నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ సమస్యల పైన ప్రశ్నించే మాలాంటి నాయకులు పైన వ్యక్తిగత కక్షలు కట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నాడని , ఉదయము నుండి సాయంత్రం వరకు బాధితులు పోలీస్ స్టేషన్లో పడిగాపులు కాసిన పట్టించుకోకపోగా మాకు న్యాయం చేయండి మహాప్రభు అని బాధితుల తరపున వచ్చిన దళిత నాయకులు, బాధితులు తమ ఆవేదనను పీలేరు ప్రజానీకానికి మీడియా ద్వారా తెలియజేయడంపై కక్ష కట్టి కౌంటర్ కేసులు పెట్టి వేధిస్తున్నాడని నేను గతంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకుని వదిలేశాడు అని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చానని ఆ విషయం మనసులో పెట్టుకొని నాపై ఆక్రోషం వెళ్లగక్కుతున్నాడని చైర్మన్ గారికి విన్నవించుకోవడం జరిగింది స్పందించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జోహార్ బాబు గారు సిఐ గారితో ఫోన్లో మాట్లాడితే సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆయన నీపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సీఐ యుగంధర్ ని హెచ్చరించడం జరిగిందన్నారు అనంతరం మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు

## జిల్లాలో జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, జూన్ 16ప్రభాత వార్త

జిల్లాలో జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పక్షోత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో... ధర్తీ ఆబ జెన్ భగిదరి అభియాన్ క్రింద ఈనెల 30వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పక్షోత్స వాలకు సంబంధించిన ప్రచార పోస్టర్లను జేసి ఆదర్శ్ రాజేంద్రన్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అత్యంత మారుమూల ప్రాంతాలలో నివాసం ఉంటున్న గిరిజనులకు రోడ్లు నీరు ఆరోగ్యం టెలి కమ్యూనికేషన్ విద్యుత్ మరియు గృహాలు వంటి మౌలిక సదుపాయాలను అందించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పక్కాగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి రాఘవేంద్ర, గిరిజన సంక్షేమ అధికారి తేజస్విని, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటీరియర్ డిజైన్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సుల పోస్టర్ ఆవిష్కరణ..



కడప కార్పొరేషన్ జూన్ 16 ప్రభాతవార్త:

ఫ్యాషన్ డిజైన్ అండ్ ఇంటీరియర్ డిజైన్ కోర్సులు విద్యార్థులకు అందిస్తున్నట్లు సమన కాలేజీ డైరెక్టర్ శ్రీ మహమ్మద్ ఇమ్రాన్ మరియు కాలేజ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్. ఐ. శివా నాయక్ లు తెలిపారు. సోమవారం కడప కాలేజీ క్యాంపస్ లో కోర్స్ లకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీ ఎస్సి కోర్సు నాలుగు సంవత్సరాలు (8 సెమిస్టర్స్ ), డిప్లొమా రెండు సంవత్సరాలు (4 సెమిస్టర్స్ ), సర్టిఫికెట్ కోర్సు ఒక సంవత్సరం ( 2 సెమిస్టర్స్ ) ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విద్యార్థులకు అందిస్తామన్నారు. ఇటువంటి కాలేజీల వలన ఉన్నత ఆశయాలతో కొత్తగా టెక్నాలజీ పొందాలనినే విద్యార్థులకు గొప్ప అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కాలేజీ లో చదువుకుంటూ వృతి పరమైన సంపాదన కూడా చేసుకోవచ్చు. అదేవిదంగా సెంట్రల్ గవర్నమెంట్ వారి స్కిల్ బేసడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కూడా ఏర్పాటు చేసి కచ్చితంగా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, విశాఖపట్నం, ఢిల్లీ లాంటి పెద్ద నగరాలలో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కాలేజీ లో హాస్టల్ సౌకర్యం, బస్సు సౌకర్యం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలేజీ పి ఆర్ ఓ జగన్ రాథోడ్, రిసెప్షనిస్ట్ జాహ్నవి పాల్గొన్నారు

# అన్నప్రసాద సేవ యధాతథం



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 16 ప్రభాత వార్త : తాము ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవ యధాతథంగా కొనసాగిస్తామని శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శివోహం అన్నప్రసాద సేవా సంఘం కమిటీ సభ్యుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రాయపురెడ్డి పాల్గొన్నారు

## రామ సుబ్బమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి

వేంపల్లె: జూన్ 16 (ప్రభాత వార్త):వేంపల్లి మండలం అలిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పొట్టిపాటి మోహన్ రెడ్డి తల్లి రామసుబ్బమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి సోమవారం వేంపల్లి లోని వారి స్వగృహానికి చేరుకుని ఆమె పార్థీవదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం గా ఉండాలని తెలిపారు.



నివాళులు అర్పించిన వారిలో వేంపల్లె మండల టీడీపీ నాయకులు జీవి రమణ , వృషబాచలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్, వేంపల్లె మండల మాజీ అధ్యక్షుడు మల్లంగి భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి శివ, కావలి భాను తదితరులు ఉన్నారు.

# డిపిఆర్ఓ చేసిన సేవలు మరువలేనివి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయచోటి జూన్ 16:ప్రభాత వార్త

బదిలీపై వెళ్తున్న డిపిఆర్ఓ పురుషోత్తం జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసి ఆదర్శ్ రాజేంద్రన్ తో పాటు పలువురు కొనియాడారు.

సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో... సమాచార శాఖ డిపిఆర్ఓ నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... నూతనంగా ఏర్పడిన జిల్లాలో డిపిఆర్ఓ తన విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని, ఆయన జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసే సమీక్ష సమావేశాలు, జిల్లాకు విచ్చేసే విఐపి వీఐపీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమాలు, వాటి లక్ష్యాలు ఉద్దేశాలను ప్రజలకు చేరవేయడం తదితరాలలో సమర్థవంతంగా విస్తృత ప్రచారం చేయడంలో జిల్లా యంత్రాంగానికి తన వంతు సహాయ సహకారాలు అందించేవారని తెలిపారు.

## ప్రతి మంగళ , బుధవారం లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం. రేపు,ఎల్లుండి రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం.

మైదుకూరు, జూన్ 16, ప్రభాతవార్త:

మైదుకూరు మండలంలో ప్రతి మంగళ,బుధవారం లలో పొలం పిలుస్తోంది ఉంటుందన్నారు. అలాగే రేపు,ఎల్లుండి రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఉదయం సరస్వతి పేట, మధ్యాహ్నం గుంటూరు కొట్టాల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 18.6.26 (బుధవారం) తేదీన మండలం లోని ఉదయం యాపరపాపల్లి మధ్యాహ్నం గొల్లపల్లి గ్రామం లో నిర్వహించ బడును. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, అనుబంధ శాఖల అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొంటారు.కావున రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందించే ప్రయోజనాలు, సాంకేతిక పరిజ్ఞానం పొందాలని గ్రామ స్థాయిలో సభలు, క్షేత్ర పర్యటనలు ఉంటాయి ప్రకటనలో తెలిపారు.

## యోగాంధ్ర సమీక్ష హాజరుపై ఇంత నిర్లక్ష్యమా!

### 16 మందికి మెమోలు. స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి ఆదేశం.



తంబళ్లపల్లె జూన్ 16 ప్రభాతవార్త ః

ఈనెల 21న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమం విజయవంతానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్షకు వీఆర్వోలతోపాటు నలుగురు ఉద్యోగులు మొత్తం16 మంది హాజరు కాకపోవడం పై స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి వారికి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి సచివాలయ పరిధిలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధనకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతిశాఖకు చెందిన అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనేలా యంత్రాంగం కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ సమీక్షలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎంఈఓ త్యాగరాజు, ఏఈ వినోద్ కుమార్, డాక్టర్ ముని కుమార్, ఏవో థామస్ రాజా, విజయ్ మండలంలోని అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

## ముద్దాయిలను కోర్టుకు తరలిస్తున్న పోలీసులువృద్ధురాలిపై అత్యాచారం కేసులో ఇద్దరికి జీవిత ఖైదు లక్ష రూపాయల జరిమానా

రాజంపేట జూన్ 16 ప్రభాతవార్త



వావి వరుసలు మరిచి ,మద్యం మత్తు తలకెక్కి, ఓ వృద్ధురాలిని దారుణంగా అత్యాచారం చేసిన కేసులో ఇద్దరు కామాంధులకు జీవిత ఖైదు విధించడంతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు కడప మహిళా, 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాలలోకి వెళితే.. అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం పెదినేని కాలువ గ్రామంతోట హరిజనవాడ కు చెందిన కొమ్మ చెన్నమ్మ(75) 9.7.2022న ఇంట్లో నిద్రిస్తుండగా ఇదే గ్రామానికి చెందిన దేసూరి నవీన్ కుమార్38) , కొవ్వూరి నరసింహులు(55)ఇద్దరూ కలిసి మద్యం సేవించేందుకు చెన్నమ్మ ఇంటికి వెళ్లి మళ్లీ మద్యం తాగుటకు నీళ్లు, గ్లాసులు కావాలని అడిగారు. అందుకు చెన్నమ్మ నా దగ్గర ఏమీ లేవు అని చెప్పి గట్టిగా అరిచి ఇక్కడ నుంచి వెళ్లిపోండి అని చెప్పింది. తిరిగి అర్ధరాత్రి సమయంలో మళ్లీ చెన్నమ్మ ఇంటికి వచ్చి మంచం పై పడుకొని ఉన్న చెన్నమ్మ ను నరసింహులు నోరుమూయగా నవీన్ కుమార్ మంచం పై నుండి ఎత్తుకొని తన ఇంటి వెనుక వైపు గల బీడు లోకి తీసుకొని పోయి ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేశారు. మహిళా కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. బాధితురాలు తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాస్మిన్ బేగం వాదన వినిపించారు.ఈ మేరకు నిందితులను దోషులుగా నిర్ణయించి కోర్టు తీర్పు చెప్పింది. మహిళా కోర్టు న్యాయమూర్తి జి.ఎస్. రమేష్ కుమార్ ముద్దాయిలకు జీవిత ఖైదు తో పాటు లక్ష రూపాయల నిర్మాణం తీర్పు చెప్పారు. ఇదే కేసులో మరో శిక్షణ కింద ఏడాది పాటు జైలు శిక్ష విధించినట్లు రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, టి.సుండుపల్లి యస్ఐ యం.శ్రీనివాసులు వివరాలు తెలియజేశారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల తక్కువ వ్యవధిలోనే ముద్దాయిలకు కఠిన శిక్షలు పడేలా చేయగలుగుతున్నామని యస్.పి.వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. దోషులకు ఇది ఒక గుణపాఠం కావాలని హెచ్చరించారు.ఈ కేసును వాదించడంలో ప్రతిభ కనపరిచిన అడిషనల్ పిపి యాస్మిన్ బేగం పోలీసు అధికారులను, కోర్టు హెడ్ కానిస్టేబుల్ 2062 సుధాకర్ నాయక్, కానిస్టేబుల్ 2549 ఈశ్వర్, కోర్టు లైజన్ ఆఫీసర్ విశ్వనాథ ను. జిల్లా యస్.పి.అభినందించారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి - డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్

కలికిరి, జూన్ 16, ప్రభాతవార్త: కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీల ప్రజలు, రైతులకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తామని మండల తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ అన్నారు. సోమవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్గా బాధ్యతలు సీన్వకరించారు. సోమవారం తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ అహ్మద్కు కలికిరి మండలంలోని సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన డిప్యూటీ తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించారు. తరువాత పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్కుమార్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి ఈకేవైసీ తప్పనిసరి

కలికిరి, జూన్ 16, ప్రభాతవార్త: కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో భూమి గల రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు ఈకేవైసీ తప్పనిసరని కలికిరి మండలం నూతనంగా మండల వ్యవసాయాధికారిణిగా బాధ్యతలు చేపట్టిన వ్యవసాయాధికారిణి హేలలత పేర్కొన్నారు. మండలంలోని రైతులు ఈకేవైసీ చేసుకునేందుకు ఈనెల 18 వరకు పొడిగించడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14 గ్రామ పంచాయతీల్లోని రైతులు ఆయా పంచాయతీల రైతు భరోసా కకేంద్రాలకు వెళ్లి పాసుపుస్తకం, లేదా వన్-బి, ఆధార్ కార్డు, సెల్ఫోన్ తీసుకొని వెళ్లి బయోమెట్రిక్ ద్వారా ఈకేవైసీ చేసుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈనెల 18న సీఎం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేయనున్నట్లు వ్యవసాయాధికారిణి పేర్కొన్నారు.ఈఅవకాశాన్ని కలికిరి మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కొండూరు లో వివాహిత మృతి

రామసముద్రం జూన్ 16 ప్రభాతవార్త మండలం లోని మాలేనత్తం గ్రామ పంచాయతీ కొండూరు గ్రామం లో ప్రమాదవశాత్తు వివాహిత మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం మేరకు వివరాలు మాలేనత్తం పంచాయతీ కొండూరు గ్రామానికి చెందిన క్రిష్టప్పకు ఎనిమిది సంవత్సరాల క్రితం పుంగనూరు పట్టణం మేలు పట్ల చెందిన సుహాసిని (26) వివాహం జరిగింది వీరికి దుష్యంత్, లెనిసా ఇద్దరు పిల్లలు కలరు ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాగునీటిలో ఎలుకల ముందు పడి ఉంది గమనించకుండా నీటిని తాగింది రెండు రోజుల నుండి కడుపునొప్పి అని చెప్పడంతో కుటుంబ సభ్యులు పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు చికిత్స తీసుకుంటూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రామసముద్రం ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో భారత వైమానిక దళంపై అవగాహన కార్యక్రమం

రాయచోటి, జూన్ 16 ప్రభాత వార్త



శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, రాయచోటిలో సోమవారం నాడు భారత వైమానిక దళం ఉద్యోగావకాశాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నుండి వచ్చిన భారత వైమానిక దళానికి చెందిన కార్పోరల్స్ ఎన్. సందీప్ కుమార్ మరియు సురేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వైద్య, శారీరక అర్హతలతో పాటు ప్రవేశ పరీక్షల ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్లో అవకాశాలు పొందవచ్చని వారు వివరించారు. .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ప్లేస్మెంట్ ఆఫీసర్ కొత్తపల్లి ఇంతియాజ్,జిల్లాఇంటర్మీడియట్అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

దువ్వూరు, జూన్ 16, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టిందని దాని ద్వారా లబ్ధి పొందాలంటే రైతులు అందరూ ఈకేవైసీ, వేలి ముద్రలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. 23గ్రామ పంచాయతీల్లో సుమారు 5వేల మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందన్నారు. దీని కొరకు ప్రత్యేకంగా 15గ్రామ సచివాయాల్లోని రైతుసేవా కేంద్రాల వద్ద వ్యవసాయ సిబ్బంది ఉంటారని వారి వద్దకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన పథకాలు అందాలంటే ఈకేవైసీ తప్పనిసరి అన్నారు. ఈ విశయంలో రైతులు త్వరగా రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి వీటిని పూర్తి చేయాలని తెలిపారు.

# విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి

దువ్వూరు, జూన్ 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఐ.బయనపల్లె గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి బొంతల రామ్మోహన్ (36) అనే రైతు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. బొంతల రామ్మోహన్ సోమవారం ఉదయాన్నే తన వ్యవసాయ పొలంలో మొక్కజొన్న పంటకు నీరు అందించేందుకు వెళ్లాడు. తన సొంత పొలం రెండున్నర ఎకరాలు, మరో 6ఎకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేశాడు. ఈ పంటకు నీరు అందించేందుకు విద్యుత్ మోటార్కు సంబంధించిన స్టాటర్ను ఆన్ చేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి కింద పడిపోయాడు. కొద్ది సేపు కేకలు వేయగా స్థానికులు గుర్తించి చాగమర్రిలోని కేరళ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యుల సూచనల మేరకు ప్రొద్దుటూరు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షించి మరణించినట్లు తెలిపారు. దీంతో భార్య రాధా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యుత్ మోటార్ల వద్ద రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను సురక్ష పద్దతుల్లో వినియోగించాలని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

దువ్వూరు, జూన్ 16, ప్రభాతవార్త:

దువ్వూరు మండల తహసీల్దార్గా సోమవారం వై.సంజీవ రెడ్డి తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ అక్బర్ బాషా జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయంలో పరిపాలనాధికారిగా బదిలీ కాగా ఆయన స్థానంలో సంజీవ రెడ్డిని నియమించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాత మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులో ఉండి సకాలంలో ధృవీకరణ పత్రాలు, అలాగే రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలచే సమావేశం నిర్వహించారు.

### జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నేత వెంకట నరసయ్య ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి కలెక్టర్ కు ఫిర్యాదు

రాజంపేట జూన్ 16 ప్రభాతవార్త ఒంటిమిట్ట గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్ కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిస్తున్నా పట్టించుకోకుండా వైకాపా వారికి వత్తాసు పలుకుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్య సోమవారం పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి సంబంధించిన లక్షలాది రూపాయల విలువచేసే గ్రామ కంఠం మరియు రోడ్లను సైతం ఆక్రమణదారులు కబ్జా చేసి ఆక్రమించుకుని రేకుల షెడ్ల నిర్మాణం జరుపుతున్న పంచాయతీ సెక్రెటరీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ స్థలాన్ని ఆక్రమణదారులు రేకుల షెడ్లు వేసి వెళ్లేందుకు దారి లేకుండా చేసి, ప్రధాన రహదారి ఆనుకునే మూసివేయడంతో ఈఏడాది అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేయలేక పోయారని వివరించారు. ఇన్ని జరుగుతున్నా పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి చర్యలు తీసుకోలేదని జాయింట్ కలెక్టర్కు వివరించారు

### ఉన్నత విద్యకు ఉరి వేసిన వైకాపా,టిడిపి కూటమి ప్రభుత్వాలు డాక్టర్ ఎన్. తులసి రెడ్డి



వేంపల్లి: జూన్ 16 (ప్రభాత వార్త):వైకాపా, టిడిపి కూటమి ప్రభుత్వాలు రాష్ట్రంలో ఉన్నత విద్య కు ఉరి వేయడం శోచనీయం, గర్హనీయం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ యస్సీ, ఎస్టీ, బీసీ, యిబీసీ తదితర వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు మెరుగైన,ఉన్నత ప్రమాణాలతో కూడిన, కార్పొరేట్ స్థాయి ఉన్నత విద్య ను అందించాలన్న ఉద్దేశంతో 2008 లో ఉమ్మడి రాష్ట్రం లో రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి గా వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్య లో ఫీజ్ రీ ఇంబర్స్ మెంటు, స్కాలర్ షిప్ పథకాలను ప్రవేశ పెట్టింది.ప్రైవేట్,ఎయిడెడ్ కాలేజీలలో చదివే పీజీ విద్యార్థులకు కూడా పై పథకాలు వర్తించేవి. రాష్ట్ర ప్రభుత్వం,విశ్వ విద్యాలయ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ వెంటనే ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి పొందాలి.సోనియా గాంధీకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ ,త్యాగ మూర్తి శ్రీమతి సోనియా గాంధీ అస్వస్థతతో డిల్లీ లోని సర్ గంగారాం ఆసుపత్రిలో చేరింది. సోనియమ్మ త్వరగా కోలుకోవాలని భగవంతున్ని తులసిరెడ్డి ప్రార్థించారు.

### వైసిపి జిల్లా యువజన భాగం కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా రహమతుల్లా ఖాన్



వేంపల్లి :జూన్ 16:(ప్రభాత వార్త) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా రహమతుల్లా ఖాన్ ను నియమించినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఎంపీ అవినాష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

### జమ్మలమడుగు టిడిపి పట్టణ పరిశీలకునిగా మేదర రవికుమార్



వేంపల్లె: జూన్ 16 (ప్రభాత వార్త):తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులను పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. జమ్మలమడుగు పట్టణ టీడీపీ పరిశీలకునిగా వేంపల్లె కు చెందిన గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ ఎంపికయ్యారు. ఆయన ఎంపిక పట్ల వేంపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియామకం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కడప జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , వేంపల్లె మండల నాయకులకు, సహకరించిన వారందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. జమ్మలమడుగు పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తానని మేదర రవికుమార్ తెలిపారు. పివిఎల్. జమ్మలమడుగు పట్టణ పరిశీలకుడిగా మేదర రవికుమార్.